
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 50 | మంగళవారం 7 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-





# రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు

# ఎస్ఐపీబీ ఆమోదం

## క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

## సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ

## ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు





**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 7):**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారాలోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ , సీఎస్ జి.సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. పరిశ్రమలు, విద్యుత్, - మిగతా2లో

# జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి

## 100 రోజుల స్పెషల్ డ్రైవ్ కు శ్రీకారం

## భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 7):**

జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై మంగళవారం కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్ లో నిర్వహించిన వర్క్ షాపులో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నీరు ఎక్కడుంటే అక్కడ అభివద్ధి బాగుంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా దేశంలో ముందు వరుసలో ఉండటానికి మనకు సమద్ధిగా ఉన్న నీటి వనరులే కారణం. అలాంటి నీటిని సంరక్షించుకునే పెద్ద సవాల్ ఇప్పుడు మన ముందుంది. ఉపరితల జలాలను జాగ్రత్తగా కాపాడుకోవడం, రానురాను తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి. - మిగతా2లో

# బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్

## ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు

- పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని రాజ్‌నాథ్ ఎద్దేవా
- రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్
- "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు

2



# ఏపీ రాజధాని సమస్యలో

# బీజేపీ ముద్దాయే

## రాజధానిపై వైసీపీ ఎంపీలు, జగన్ వేర్వేరు అభిప్రాయాలతో మాట్లాడటం విడ్డూరం

## అమెరికా చేస్తున్న యుద్ధంపై ప్రధాని మోదీ స్పందించాలి

## సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 7):**

రాజధాని అమరావతి విషయంలో భారత కమ్యూనిస్టు పార్టీ స్పష్టంగా ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ గుర్తు చేశారు. విజయవాడలోని దాసరి భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి శంకర్ కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ.. జగన్ ప్రతిపక్ష నేత ఉన్నప్పుడు రాజధానిగా అమరావతే ఉండాలని, దానికి 30 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని జగన్ చెప్పినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత మాటమార్చితే ప్రజలు తిరస్కరించారని చెప్పారు. తరువాత ప్రజలు స్పష్టమైన తీర్పు కూడా ఇచ్చారని తెలిపారు. దేశంలో చాలా రాజకీయ పార్టీలు, పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన తరువాత అమరావతిని రాజధానిగా అంగీకరించాల్సి ఉంటుందన్నారు. వైసీపీ ఎంపీలు, జగన్మోహన్రెడ్డి వేరువేరు అభిప్రాయాలతో మాట్లాడటం మంచిది కాదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని, సీఆర్డీఏ భూములపై ప్రచార పిచ్చిని తగ్గించి పనులు చేయాలని హితవు పలికారు. రాజధానికి చట్టబద్ధత ఉందని, డబ్బులు ఉన్నాయని ఇక పనులు వేగంగా చేయాలని సూచించారు. జగన్ మూడు రాజధానులు అంటూ కొత్త సమస్యను తెచ్చిప్పుడు బీజేపీ - మిగతా2లో

# బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు

కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్?కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్?పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి." ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్? రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్?నాథ్? ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు.

**కేంద్రంపై టీఎంసీ ఫైర్?**

మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్



రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది. ఎన్నికల సభలో మాట్లాడిన ఎంపీ అభిషేక్ బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "56 అంగుళాల ఛాతీ గల ప్రధానమంత్రి, ఆయన హోం మంత్రి ఓట్ల ప్రచారంలో ఎంతగా మునిగిపోయారంటే బంగాల్‌పై జరుగుతున్న ప్రత్యక్ష దురాక్రమణ బెదిరింపులకు స్పందించడానికి వారికి సమయం లేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించారు. అయినా భారత యూనియన్‌లోని ఒక రాష్ట్రంపై, సార్వభౌమాధికారంపై జరిగిన ఈ ఘోరమైన దాడిని ఖండించే ధైర్యాన్ని నరేంద్ర మోదీకీ, అమిత్ షా గానీ లేదు. వారికి బంగాల్ ప్రజల ప్రాణాలు ఏమాత్రం లెక్కలేనట్టుగా ఉన్నాయి. వీరిద్దరు చాలా పిరికివాళ్లు. వారికి కనీసం కొద్దిపాటి ధైర్యం ఉన్నా, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్‌కు, భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలి. నరేంద్ర మోదీకి ఆ ధైర్యం ఉందా? అమిత్ షాకు ఆ ధైర్యం ఉందా? రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ ధైర్యం ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

**పాకిస్థాన్ రక్షణ మంత్రి పిచ్చి ప్రేలాపనలు**

కాగా కొద్ది రోజుల క్రితం భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరుపారేసుకున్నారు. భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పిచ్చి ప్రేలాపనలు చేశారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ అక్కసు వెళ్లగక్కారు. అయితే, తన వాదనలకు బలం చేకూర్చేలా ఖవాజా, ఎటువంటి ఆధారాలూ ఇవ్వకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ హెచ్చరికలపై ఖవాజా ఇప్పటికే తన అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం ఘటన జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తమపై జరిగే దాడులను తిప్పికొడతామని ఖవాజా మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు.

# చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!

అసోం ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోంను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబాటుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం."

**చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!**

'సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్? అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటుదారుల జోన్‌గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటుదారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ-ఎన్?డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్?, జీవనోపాధి కలుగుతాయి' అని అమిత్? షా అన్నారు.

**మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహం**

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్‌ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని



అమిత్ షా తీవ్రంగా ఖండించారు. "దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్?, విక్రమ్ సారాభాయ్, ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్?ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం? ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'ఆర్?ఎస్?ఎస్?ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి' అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. 'ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, ఆర్?ఎస్?ఎస్? సభ్యులు మీ ముందే ఉంటారు' అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వం చేపట్టినప్పటి నుంచి, ఆ పార్టీ నేతల బహిరంగ ప్రసంగాలు, ప్రమాణాలు పడిపోయాయని షా అన్నారు.

**బంగాల్‌లో పరివర్తన ఖాయం**

ఇక బంగాల్‌లో ఈసారి 'పరివర్తన' (మార్పు) అనివార్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, చొరబాటుదారులందరినీ, వారి దేశాలకు తిరిగి పంపిస్తామని ఆయన ప్రకటించారు. అసోంలోని పాతార్?కండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అసోం బరాక్? వ్యాలీలో కాంగ్రెస్ అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించిందని, తద్వారా శ్రీభూమి, సిల్చార్?, కాచార్ జిల్లాలలో వారి ప్రాబల్యం పెరిగేలా చేసిందని ఆయన ఆరోపించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వస్తే, అక్రమ చొరబాటుదారులు ఎవ్వరూ రాష్ట్రంలో ఉండలేరని తెలిసి, కాంగ్రెస్ దానిని వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. ఇక అసోంలోని 'జాతి' (సమాజం), 'మాటి' (భూమి), 'భేటీ' (పునాది)లను రక్షించడానికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ, ప్రాంతీయ భావాలపై ఆయనకు ఉన్న అవగాహనను అమిత్? షా ప్రశ్నించారు. కరీంగంజ్? పేరును బీజేపీ శ్రీభూమిగా మార్చిందని ఆయన గుర్తు చేస్తూ, ఇటలీ మూలాలు ఉన్నవారికి ఈ పేరు మార్పు ప్రాముఖ్యత గురించి ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అస్సామీ, బంగాలీ భాషలకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా కల్పించారని ఆయన పేర్కొన్నారు. కాగా, అసోం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 9న ఒకే దశలో జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు 2026 మే 4న వెలువరించనున్నారు.


# కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఆయా రాష్ట్రాల్లో రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 5 గంటల తర్వాత మూగబోయాయి. ప్రచారానికి చివరి రోజున కావడంతో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. కేరళలో గా.ఐ.ఖీ, ఖణఖీ పరస్పరం విమర్శలు గుప్పించుకున్నాయి. అసోంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రచార హోరు వాడివేడిగా జరిగింది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ప్రధాన పార్టీల ప్రచారం జోరుగా సాగింది.

**అసోంలో ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం**

అసోం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ప్రచారం ఆఖరి రోజున ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులను ప్రోత్సహించిందని, రాష్ట్ర అభివృద్ధికి నిరోధకంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బహుభార్యాత్వాన్ని నిరోధించడానికి ఉమ్మడి పౌరస్మృతి-ఖజజ అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. తమ పాలనలో బాల్య వివాహాలను 84 శాతం తగ్గించామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేశామని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు.

మరోవైపు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రతిపక్ష కూటమి తరపున జోరుగా ప్రచారం చేశారు. బీజేపీ ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని, సీఎం, ఆయన కుటుంబ సభ్యులు భారీ అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్ ఆరోపించింది. తాము అధికారంలోకి వస్తే మహిళల



కు నగదు సాయం, ఆరోగ్య బీమా, స్థానిక ప్రజలకు భూమి హక్కులు కల్పిస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. ఏప్రిల్ 9న అసోంలో పోలింగ్ జరగనుండగా మొత్తం 126 స్థానాల్లో బరిలోకి దిగిన 722 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. గతంలో పలు విడతలుగా జరిగిన ఎన్నికలకు భిన్నంగా, ఈసారి అసోంలో కేవలం ఒకే దశలో పోలింగ్ జరగనుంది.

**ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్న ప్రధాన పార్టీలు**

కేరళంలో ఇండియా కూటమి, గా.ఐ.ఖీ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నాయి. అభివృద్ధి, అవినీతి అంశాలే లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధించుకున్నాయి. ఈ ఎన్నికల్లో కేరళలోని 140 స్థానాలకు 883 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.32 కోట్ల మంది పురుషులు, 1.39 కోట్ల మంది మహిళలు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. అటు దాదాపు 2.42 లక్షల మందికి పైగా విదేశీ ఓటర్లు ఉన్నారని ఈసీ తెలిపింది. కాగా, ఈ ఎన్నికల్లో ప్రధానంగా గాణఖీ, ఖణఖీ, చీణూ కూటముల మధ్య పోటీ నెలకొంది.

**పుదుచ్చేరిలో జోరుగా ప్రధాన పార్టీల ప్రచారం**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ప్రధాన పార్టీల ప్రచారం జోరుగా సాగింది. పుదుచ్చేరిలోని 30 స్థానాలకు 294 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానంగా ఎన్డీఏ- ఇండియా కూటమికి మధ్య పోటీ నెలకొంది. పుదుచ్చేరి, కారైకల్, మాహే, యానాం ప్రాంతాలలో కలిపి అసెంబ్లీలో ముప్పై సీట్లు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 9,48,977 మంది ఓటర్లు ఉండగా, అందులో 4,45,761 మంది పురుషులు, 5,03,076 మంది మహిళలు, 140 మంది ట్రాన్స్?జెండర్లు ఉన్నారు.

**మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు**

ప్రస్తుతం 5 రాష్ట్రాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహిస్తోంది. తొలి విడతలో కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న ఎన్నికలు నిర్వహించనుండగా తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. ఇక బంగాల్‌లో 2 విడతలుగా ఓటింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 23న, రెండో విడత 29న నిర్వహించనున్నారు. ఎన్నికల ఫలితాలను మే 4న వెలువడనున్నాయి.

## రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్ధ్యనికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్ కు కనెక్టు చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచనలు చేశారు. దీనిపై స్పందించిన సీఎం సమీప భవిష్యత్తులో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

16వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకు 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 9.60 లక్షల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 538 ఎంఓయూలకు గానూ రూ.11.38 లక్షల పెట్టుబడులు, 13.95 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాల కల్పన జరుగనుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ఏపీ రాజధాని సమస్యలో బీజేపీ ముద్దాయే

-మొదటిపేజీ తరువాయి

నాయకులు ప్రధాని మోదీ శంఖుస్థాపన చేశారని మార్చటానికి వీలు లేదని చెప్పలేదని, కనీసం అమిత్ షా కూడా స్పందించలేదన్నారు. ఇప్పుడు రాజధాని నిర్మాణానికి కేంద్రం సాయం ఉందని బీజేపీ నేతలు నంగనాచి మాటలు మాట్లాడున్నారని ఎద్దేవ చేశారు. రాజధాని సమస్యలో బీజేపీ కూడా ముద్దాయేవని పేర్కొన్నారు. ఇరాన్ పై ఇజ్రాయేల్ తో కలిసి అమెరికా చేస్తున్న యుద్ధం ప్రపంచ దేశాల్లో అనేక సమస్యలకు కారణం అవుతున్న పరిస్థితుల్లో ప్రధాని మోదీ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యుద్ధోన్మాదంతో వ్యవహరిస్తూ పిచ్చిప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా యుద్ధాన్ని ఖండించలేని వ్యక్తి ప్రధానిగా ఉండటం సిగ్గుచేటన్నారు. యుద్ధంపై మోదీ వెంటనే స్పంచాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు యాడికి పర్యటనకు వెళ్లి రాయలసీను అభివద్ధికి 200 టీఎంసీ నీళ్లు అవసరం ఉందని, గోదావరి నీళ్లు దాదాపు 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని వాటిని మళ్లించాల్సి అవసరంపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గాలేరు నగరి, వెలుగొండ ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేసి 30ఏళ్లు అవుతున్నా ఎప్పటికి పూర్తైతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇప్పుడు శ్రీకాకుళంలో వంశధార, నాగావళి నదుల నుంచి అనంతపురానికి నీళ్లు తీసుకెళతామని చంద్రబాబు కొత్త పాట అందుకున్నారన్నారు. 1995లో శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టులను నిర్దిష్ట గడువులో పూర్తి చేస్తామని స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. గోదావరి నీళ్లను రాయలసీమకు మళ్లించటం ద్వారా ఆ ప్రాంతం అభివద్ధి చెందుతుందన్నారు.

## జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి

-మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తును సుందరంగా నిర్మించుకోవాలంటే ప్రతి నీటి చుక్క ఎంత విలువైందో తెలుసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమయ్యే నీటి సంరక్షణ చర్యలు, వథా అయ్యే నీటిని కాపాడుకునే చర్యలను వేగవంతం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మనం భరోసానిచ్చినట్లు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "100 రోజుల నీటి వినియోగ డ్రైవ్" అనే కార్యక్రమాన్ని ఈ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు చేపట్టింది. దీనిలో ప్రజల్లో చైతన్యం కలిగించి భూగర్భ జలాల పెంపుదల, నీటి వథాను అడ్డుకోవడం, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలను తీసుకుంది. ప్రకతిలో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందనేది భారతీయ సంస్కతికి మూలం. ప్రకతిని కాపాడుకుంటే, ప్రకతి మనకు మంచి చేస్తుంది. జీవితాన్ని, ప్రకతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు అనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రకతి ఇచ్చిన నీటి వనరులను ఉపయోగించుకోవడంలో జాగ్రత్త వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ , కాలుష్య నియంత్రణమండలి ఛైర్మన్ డా.పి కష్ణయ్య, ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాల రాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు

ఓట్ల తొలగింపుపై బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తర్వాత మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించిందని ఆరోపించారు. ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర దినాజ్‌పుర్ వంటి గణనీయమైన మైనారిటీ జనాభా ఉన్న జిల్లాల్లో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో పేల మాదిరిగా ఏరివేస్తున్నారని మమతా ఆరోపించారు. అయితే, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించిన వారి పక్షాన టీఎంసీ న్యాయ పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ విషయంపై తాము సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో దాదాపు 32 లక్షల పేర్లను ఈసీ ఓటరు జాబితాలో తిరిగి చేర్చిందని చెప్పారు. అలాగే, జాబితాలో పేర్లు లేని వారు ట్రైబ్యునల్ ఎదుట హాజరవ్వాలని సూచించారు. నాదియా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. అలాగే, చొరబాట్లపై కేంద్ర వైఖరిని మమతా ప్రశ్నించారు. దేశ సరిహద్దులను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మమత స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్రం, తమ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సహా హక్కులను కాపాడుకునేందుకు బంగాల్ పౌరులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు బంగాల్ ప్రజల గౌరవాన్ని, గుర్తింపును కాపాడే పోరాటమని అభివర్ణించారు. ఇదిలా ఉండగా, ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం బంగాల్? ఓటర్ల జాబితా నుంచి దాదాపు 91 లక్షల మంది ఓటర్లను తొలగించారు. అయితే, రాష్ట్రానికి సంబంధించి తుది జాబితా ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తున్నారని మమతా ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన డేటా ప్రకారం, గత ఏడాది అక్టోబర్ చివరి నాటికి గుర్తించిన 7.66 కోట్ల మంది ఓటర్ల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటే, ప్రస్తుతానికి రాష్ట్రంలో జరిగిన మొత్తం తొలగింపుల శాతం 11.85 శాతానికి పైగా ఉన్నాయి. అలాగే, ఎస్?ఐఆర్? ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన మొత్తం తొలగింపుల సంఖ్య 90.83 లక్షలకు పైగా ఉంది. పరిశీలనలో ఉన్న 60.06 లక్షల మంది ఓటర్లలో దాదాపు 27.16 లక్షల మందిని జాబితా నుంచి తొలగించినట్లు ఈసీ గణాంకాలు వెల్లడించాయి. మరోవైపు, ముస్లిం జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లాలో అత్యధిక తొలగింపులు నమోదైనట్లు గణాంకాలు తెలిపాయి. ఈ జిల్లాలో న్యాయపరమైన పరిశీలనలో ఉన్న 11.01 లక్షల పేర్లలో 4.55 లక్షలకు పైగా పేర్లను జాబితా నుంచి తొలగించారు. దీనితో ఆ జిల్లాలో పరిశీలనలో ఉన్న ఓటర్ల తొలగింపు శాతం సుమారు 41.33 శాతానికి చేరింది. అలాగే, బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న ఉత్తర 24 పరగణాల జిల్లాలో కూడా గణనీయమైన తొలగింపులు నమోదయ్యాయి. ఇక్కడ పరిశీలనలో ఉన్న 5.91 లక్షల మంది ఓటర్లలో 3.25 లక్షలకు పైగా ఓటర్లు ఓటు వేయడానికి అర్హులు కాదని తేలింది. అలాగే మాల్దా జిల్లాలో న్యాయపరమైన సమీక్షలో ఉన్న 8.28 లక్షల మంది ఓటర్లలో 2.39 లక్షలకు పైగా ఓటర్లను జాబితా నుండి తొలగించారు. అలాగే, న్యాయపరమైన పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం దక్షిణ 24 పరగణాల జిల్లాలో తొలగింపుల సంఖ్య దాదాపు 2.23 లక్షలు, తూర్పు బర్ధమాన్ జిల్లాలో 2.09 లక్షలు, నాదియా జిల్లాలో 2.98 లక్షలుగా నమోదైనట్లు ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చెందిన భవానిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న కోల్‌కతా సౌత్‌లో 28,000 మందికి పైగా ఓటర్లను తొలగించారు. కోల్‌కతా నార్త్‌లో

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

- వచ్చే ఎన్నికల్లో మహిళలకు పెద్ద ఎత్తున సీట్లు
- అనంతలో వైసీపీ మహిళా విభాగం ఆత్మీయ సదస్సు

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 7:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ కరువైందని రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు దాడులు జరుగుతున్నాయని వీటిపై వైయస్సార్సీపి పెద్ద ఎత్తున పోరాటం చేయాలని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు . అనంతపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళా విభాగం ఆత్మీయ సదస్సు ముఖ్య అతిథులుగా హాజరైన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ మనోహరి అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఒక కుటుంబం బాగు పడాలన్నా, సమాజం బాగుండాలన్న మహిళల పాత్ర ఎంతో కీలకం. సమాజంలో మహిళల ప్రాధాన్యత పెరిగింది. రాజకీయ అవకాశాలు కూడా పెరగబోతున్నాయి. రానున్న ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తే శాసనసభ, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం పెరుగుతుంది. అని అనంత వెంకట్రాంరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల్లో విద్యార్థి, యువజన, మహిళ విభాగాల పాత్ర ఎంతో కీలకం. వైఎస్ జగన్ పాలనలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేశారు. సామాజికంగా, ఆర్థికంగానే కాకుండా రాజకీయ అవకాశాలు కల్పించారు.





కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరిగిపోయాయి. అనంతపురంలో గిరిజన విద్యార్థిని హత్య, రామగిరి మండలం ఏడుగుర్రాపల్లిలో దళిత విద్యార్థిని, హిందూపురంలో అత్తాకోడళ్లపై అఘాయిత్యాలు జరిగాయి. ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండాపోయింది. మహిళలంతా నాయకత్వం లక్షణాలు పెంపొందించుకోవాలి. పార్టీని ప్రతి ఒక్కరూ బలోపేతం కావాలి. సోషల్ మీడియాను బలమైన ఆయుధంగా చేసుకుని ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టండి. అని అనంత పిలుపునిచ్చారు. వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. అని వెంకట్రాంరెడ్డి అన్నారు. సమాజంలో కొందరు ఆలికి, చెల్లికి మధ్య తేడా లేకుండా జర్నలిజం చేస్తున్నారు. పత్రికలను అడ్డంపెట్టుకుని మనపై బురద జల్లాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అందరూ ఇలాంటి ఘటనలను ఖండించాలి. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలోకి తీసుకురావడానికి మనమంతా ఐక్యంగా ఉండాలి. అని వెంకట్రామిరెడ్డి అన్నారు. రాష్ట్రం బాగుండాలంటే వైసీపీ అధికారంలోకి రావాలి. పేదలకు, మహిళలకు మంచి జరగాలంటే వైఎస్ జగన్ సీఎం కావాలి. రానున్న ఆగస్టు, సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ బలాన్ని చూపిద్దాం. అని అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు

# పాసుపుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత







- రామగిరి మండలంలో 560మందికి పాసుపుస్తకాలు పంపిణీ
- ఎగువపల్లి మారెమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్

**- అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 7:**గత కొన్నేళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మీభూమి - మీహక్కు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పెద్ద కొండాపురం గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు రైతులు ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని పెద్ద కొండాపురం, చిన్న కొండాపురం, రెడ్డివారిపల్లి, మక్కినవారిపల్లి గ్రామాల పరిధిలోని 560 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. అలాగే రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గతంలో అనేక సమస్యలు ఉండేవని.. ఇప్పుడు వాటికి పరిష్కారం చూపించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామాల్లో అనేక భూ సమస్యలను ప్రత్యక్షంగా మనం చూశామన్నారు. అయితే వీటికి పరిష్కారం చూపించాలంటే సమగ్రమైన సర్వే చేసి పాసుపుస్తకం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ఇష్టమొచ్చినట్టు వ్యవహరించి..సమస్యను మరింత పెద్దది చేశారన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చాక..వీటిని పరిష్కరించి.. రాజ ముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందజేస్తున్నట్టు తెలిపారు. జగన్ తన పిచ్చి పనులతో అనేక సమస్యలు సృష్టించారన్నారు. పబ్లిసిటీ కోసం తన ఫోటోలను సర్వేరాళ్లు, రైతు పాసుపుస్తకాలపై వేసుకున్నారన్నారు. ఇప్పుడు అమరావతిపై కక్షకట్టి తన పేరు ఉండాలన్న ఉద్దేశ్యంతో మావిగన్ అంటూ తుగ్లక్ తరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శలు చేశారు... మారెమ్మ అమ్మవారి జాతరలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్

రామగిరి మండలం ఎగువపల్లి (కొత్తగేరి) గ్రామంలో మారెమ్మ అమ్మవారి ఊరి జాతర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేలు, శ్రీరామ్ కి ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులంతా ఐక్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత గ్రామస్థులందర్నీ పలుకరిస్తూ.. సందడిగా గడిపారు...

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ..



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 7:** ధర్మవరం మండలం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శరీరం అనునది ఒక దేవాలయం లాంటిది దానిని శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచుకోవడం మన కనీస బాధ్యత అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దిలీప్ ప్రజలను ఉద్దేశించి తెలిపారు. అలాగే ప్రతి దినము ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిశుభ్రమైన ఆహారం తీసుకుంటూ మరియు పరిశుభ్రమైన నీరు తీసుకొని తగిన పోషకాహారం తీసుకుంటూ రోజుకు కనీసం 30 నిమిషాలు చొప్పున వ్యాయామం మరియు యోగ కార్యక్రమాల్లో పాల్గొన వలెనని తెలిపారు. అలాగే ఏప్రిల్ ,మే నెలలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి గర్భిణీ స్త్రీలు మరియు వృద్ధులు బయటికి ఉదయం గాని సాయంత్రం గాని వచ్చి వారి యొక్క పనులను చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు దిలీప్ కుమార్ మరియు పుష్పలత మరియు హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి మరియు హెల్త్ అసిస్టెంట్ లు ఆంజనేయులు ,రాజశేఖర్ మరియు వైద్య సహాయ సిబ్బంది లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## తిరుమలలో అదనపు ఈవో తనిఖీలు



**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 7:**తిరుమలలో కేంద్రీకృత టీటీడీ పరిపాలనా భవనాన్ని నిర్మించేందుకు టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా రామ్ భగీచా బస్టాండ్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆకాశగంగ వద్దకు చేరుకున్న అదనపు ఈవో దుకాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీవారి సేవా సదన్ పక్కన ఉన్న లేబర్ షెడ్లను కూడా తనిఖీ చేశారు.అనంతరం తిరుమలలోని ఏటీసీ వద్దకు చేరుకున్న ఆయన రెవెన్యూ విభాగానికి కాటేజీ కేటాయింపుపై స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తిరుమల ఎస్టేట్ ఆఫీసర్ వేంకటేశ్వర్లు, వీజీవో సురేంద్ర, ఈఈలు శ్రీనివాసరావు, వేణు గోపాల్, డీఈ చంద్ర శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రుషికొండ ప్యాలెస్ ఆదాయ వనరుగా మారుస్తాం

-- ప్రజల సందర్శన కోసం అనుమతి
-- మంత్రి కందుల దుర్గేష్



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 7):** విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్‌ను ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మారుస్తామని టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. వాటి సద్వినియోగంపై సచివాలయంలో మంగళవారం కేబినెట్ సబ్ కమిటీ 5వ భేటీ జరిగింది. భేటీలో మంత్రి కందుల దుర్గేష్ తో పాటు వర్చువల్ గా హాజరైన మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి 5 భేటీల సారాంశంతో కూడిన తుది నివేదికను త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందిస్తామని ప్రకటన... సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ అంశాన్ని రాష్ట్ర కేబినెట్ ముందు ఉంచి తుది నిర్ణయం వెల్లడిస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల ప్యాలెస్ నిర్వహణకే నెలకు రూ. 25 లక్షల ప్రజాధనం ఖర్చు కావడంపై మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం హిల్ టాప్ పైన 2400 చదరపు మీటర్లు, కొండ కింద మరో 2400 చదరపు మీటర్లు.. వెరసి 4800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉందని కమిటీ ప్రాథమికంగా గుర్తించిందన్నారు. దీని ఆధారంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా, ప్రాపర్ యుటిలైజేషన్ చేసే దిశగా కమిటీ ఆలోచిస్తుందన్నారు. ఈ భవనాల నిర్వహణకు తాజ్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి ప్రఖ్యాత అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తిని కనబరిచాయన్నారు.. ఇతర ఆసక్తిగల సంస్థలను కూడా ఆహ్వానించే అంశంపై కమిటీ చర్చించిందన్నారు. భేటీల సారాంశంతో కూడిన తుది నివేదికను త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ అంశాన్ని రాష్ట్ర కేబినెట్ ముందు ఉంచి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కమిటీ తరపున మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు.. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ




**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 7:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, ఐఎంఏ డాక్టర్ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యుడు రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ ఎస్.నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న జీవనశైలి వ్యాధులైన ఉబకాయము, చక్కెర వ్యాధి, అధిక రక్తపోటు, ప్రాణాలను కదిలిస్తున్న క్యాన్సర్ వ్యాధి యొక్క నివారణ, చికిత్సలను గూర్చి చర్చించడం, వివరించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య అవగాహనలో భాగంగా చక్కెర వ్యాధి అధిక రక్తపోటు కలవారికి కంటి రెటీనా పరీక్షల ద్వారా కంటి చూపును కాపాడుకొనుట గూర్చికూడా తెలుపుతూ కరపత్రాలను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్, అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బి వి సుబ్బారావు, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వాసుదేవరెడ్డి, పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతిలో ఎన్‌ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయం

-- మత్స్యరంగానికి విస్తృత ప్రయోజనాలు
-- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 7):** అమరావతిలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయబట్టే ఎన్ఎఫ్‌డీబీ ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో ప్రముఖ ఆక్వాకల్చర్ రాష్ట్రంగా ఉండటంతో అమరావతిలో పూర్తి స్థాయి ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన భూమి, ప్రాథమిక మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లేఖ ద్వారా తెలియజేశారని మంత్రి వెల్లడించారు. దేశంలో ఆక్వాకల్చర్ రంగంలో అగ్రగామి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌కు ఇది కీలక ముందడుగు అని, రాష్ట్ర మత్స్యరంగ అభివద్ధికి ప్రధాన కేంద్రంగా మారనుందని తెలిపారు. మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, ఫీడ్ మేనేజ్‌మెంట్, వ్యాధి నియంత్రణపై శిక్షణలు స్థానికంగా అందుబాటులోకి రానున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయం వేగవంతంగా చేరేలా సహకరిస్తుంది. ప్రాసెసింగ్, నిల్వ, రవాణా, ఎగుమతుల రంగాల్లో సాంకేతిక మద్దతు లభించడం ద్వారా మత్స్య ఉత్పత్తుల నాణ్యత మెరుగుపడుతుంది. మార్కెటింగ్ అవకాశాలు విస్తరించడంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, యువతకు కొత్త ఉపాధి మార్గాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**కందుల కొనుగోలు గడువు మే 4 వరకు పొడిగింపు**

రాష్ట్రంలో కందుల కొనుగోలు గడువు మే 4 వరకు పొడిగించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఖరీఫ్ 2025--26 సీజన్‌కు సంబంధించి కందులు (రెడ్ గ్రామ్/తూర్) కొనుగోలు గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయం అని అన్నారు.

## మన మిత్ర.. పాలనలో విప్లవాత్మక మార్పులు

-- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ






**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 7):** రాష్ట్రాన్ని డిజిటల్ భద్రతలో అగ్రగామిగా నిలపాలనే దూరదష్టితో, దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో కూడిన "సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు.. దీని ద్వారా ప్రభుత్వ విభాగాలు, కీలక మౌలిక వసతులు, పౌరుల డేటాకు సమగ్ర రక్షణ కల్పిస్తూ, సైబర్ ముప్పులను ముందుగానే గుర్తించి సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. మంగళవారం విజయవాడ కానూరు లోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీటీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర), సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మన్నవ మోహన కష్ణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచనతో, దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా 1,000 కి పైగా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశామని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ తెలిపారు. మన మిత్ర డిజిటల్ పాలనలో సరికొత్త అధ్యాయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా 95523 00009 నంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా నిమిషాల్లో సేవలు పొందవచ్చని ఆయన వివరించారు. ఏపీటీఎస్ ప్రతినిధులు శ్రీనివాస్, దినేష్ లు సైబర్ మోసాల పై విద్యార్థులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వీఆర్ సిద్ధార్థ కళాశాల వైస్ ఛాన్సలర్ డా. పి. వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా. జె. శివరామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## లొల్లలో మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎంపీ దగ్గుబాటి, ఎమ్మెల్యేలు వేగుళ్ళ, నల్లమిల్లి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 07:** తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం లొల్లగ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ చేసిన రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, మండపేట శాసనసభ్యులు, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మరియు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వివివి చౌదరి, బిజెపి సీనియర్ నాయకులు కంటిపూడి సర్వారాయుడు, లొల్ల మాజీ గ్రామ సర్పంచ్ చాట్రాతి రాంబాబు,సుంకవల్లి గంగరాజు, ఆలమట్టి కృష్ణ, కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో అనపర్తి, మండపేట నియోజకవర్గాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతికి రాజముద్రతో నెరవేరిన ఆంధ్రుల ఆకాంక్ష

- చంద్రబాబు విజన్, రైతుల త్యాగానికి దక్కిన విజయం
- చంద్రబాబు అంటేనే ఒక 'బ్రాండ్'
- విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్





**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 7:** ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్దాల కల సాకారమైందనీ, రాష్ట్ర రాజధానిగా అమరావతికి అధికారికంగా రాజముద్ర పడటంతో ప్రజలంతా సంబరాలు చేసుకుంటున్నారని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన అమరావతి బిల్లుపై గౌరవ రాష్ట్రపతి సంతకం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసిందన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో గత ఐదేళ్లుగా సాగిన అనిశ్చితికి తెరపడి, నవ్యాంధ్ర నిర్మాణానికి మార్గం సుగమమైందనీ . ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. విజయవాడ గురునానక్ కాలనీలోని పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ కేశినేని శివనాద్ మాట్లాడారు. నేటి అమరావతి శాశ్వత రాజధాని రైతుల త్యాగం.. అన్నారు. అమరావతి నిలబడిందంటే అది కేవలం రాజకీయ నిర్ణయం కాదు, వేలాది మంది రాజధాని రైతులు ,మహిళల రక్తం, కన్నీరు, త్యాగ ఫలితమని కొనియాడారు . గత ప్రభుత్వ వైసిపి పాలనలో అమరావతి రాజధాని ప్రాంత ప్రజలను, రైతులను అనేక ఇబ్బందులు పెట్టారని, ఆ ఇబ్బందులను తట్టుకొని నిలబడిన ప్రతి ఒక్కరి త్యాగమే నేటి రాజధాని అమరావతి ప్రాంతం అన్నారు. అమరావతి అంటే కేవలం నాలుగు భవనాలు కాదని, అది రాష్ట్రాన్ని నడిపించే ఒక శక్తి అన్నారు. సమర్థవంతమైన శక్తియుత రాజధానిని నిర్మాణం చేయగలరని నమ్మకంతోనే ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ను మొదటి నుంచీ నమ్మారన్నారు . ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌ను ఏ విధంగానైతే అభివృద్ధి చేశారో, అంతకు మించి అమరావతిని తీర్చిదిద్దుతారని దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు ముక్తకంఠంతో చాటి చెప్తూ... లోక్‌సభలో అమరావతి శాశ్వత రాజధాని చట్టబద్ధత బిల్లు వచ్చినప్పుడు ప్రతిపక్షాలు సైతం చంద్రబాబు సామర్థ్యాన్ని వేనోళ్ల పొగిడాయన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌కు నిదర్శనమని తెలిపారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించడమే కాకుండా రాజధాని అంశాన్ని ఓ కామెడీ పీస్ గా జగన్ మార్చాడు అన్నారు. మావిగన్ అంటూ కొత్త కొత్త పేర్లు తీసుకువచ్చి రాజధాని ప్రతిష్ట దిగజార్చేలా జగన్ మాట్లాడుతున్న తీరు వైసిపి పార్టీ నాయకులే అసహ్యించుకునేలా ఉందన్నారు. మావిగన్ లో అసలు అమరావతి పేరు ఎక్కడ ఉందో జగన్ చెప్పాలన్నారు. సి ఆర్ డి ఏ పరిధిలు కూడా తెలియని జగన్ రాజకీయాల్లో పనికిరాడు అన్నారు. రాజధాని నోటిఫికేషన్‌తో పాటు విజయవాడ, గుంటూరు నగరాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వచ్చే ఏడాది మార్చిలో సెన్సస్ పూర్తి కాగానే గ్రేటర్ విజయవాడ ఏర్పాటు జరుగుతుందన్నారు. కార్యక్రమానికి హాజరై ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ సైతం హర్షం వ్యక్తం చేయగా, టిడిపి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల భూసమస్యలకు పరిష్కారం





- : అమిద్యాల పంచాయతీలోని మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించేందుకు మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులకి కృతజ్ఞతలు తెలియజేసిన మూలగిరిపల్లి గ్రామ రైతులు

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 07 :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లోవందేళ్ల భూసమస్యలకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిష్కారం చూపించారు. ఉరవకొండ మండల పరిధిలోని అమిద్యాల పంచాయతీలో ఉన్న మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించేందుకు మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి చేశారు. ఇందులో భాగంగా మంగళవారం అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు.

ఉరవకొండ మండలం, అమిద్యాల పంచాయతీలో ఉన్న మూలగిరిపల్లి గ్రామ రైతులు వంశపారంపర్యంగా, పూర్వీకుల భూములను వందేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నా పట్టాదారులు పాసుపుస్తకాలు మాత్రం లేవని, ఆన్ లైన్ లో కూడా లేమని, భూసమస్యలకు పరిష్కారం చూపించాలని ఇంతకుముందు మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. ఈ విషయమై వెంటనే దృష్టి సారించి సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి మూలగిరిపల్లి గ్రామ రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపించేలా, వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీనిపై ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చేలా మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నేడు మంత్రి క్యాంపు కార్యాలయంలో పట్టాదారు పాస్ పుస్తకాలను సంబంధిత గ్రామ రైతులకు మంత్రి అందజేశారు. వందేళ్ళకిపైగా ఉన్న సమస్యను పరిష్కరించిన, తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేసేందుకు కృషిచేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కు మూలగిరిపల్లి గ్రామ రైతులు ఉమక్క, జయప్ప, ఈశ్వరయ్య, మల్లయ్య, వెంకటేశు లు, బసన్న, మహేష్, తదితరులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానించారు.

# అనంత అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేయండి

- నిధుల వాడకంలో పారదర్శకత, సద్వినియోగం కనిపించాలి
- : ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 07 :** ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. మనకు బడ్జెట్ లో తగిన కేటాయింపులు జరుగుతున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని.. అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జశ్వంత్ రావు, వైద్యం, విద్య, మెప్మా, ఐసీడీఎస్, రెవెన్యూ, డిఆర్డిఏతో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది నియోజకవర్గానికి నిధుల కేటాయింపుల గురించి ఎమ్మెల్యే వివరించారు. అనంతపురం అర్బన్ నియోజరవర్గంలోని ప్రధాన శాఖలకు మొత్తం రూ.475 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. ఇందులో సింహభాగం ఆరోగ్య శాఖకు 210 కోట్లు ఉందన్నారు. జిల్లా మొత్తం స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం 11.3% వాటాను అందిస్తోందన్నారు. ఇందులో రియల్ ఎస్టేట్, వ్యాపార రంగాలు ప్రధాన శక్తులుగా ఉన్నాయని చెప్పారు. విద్య 25 కోట్లు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్లు 21 కోట్లు, వ్యవసాయానికి 16 కోట్లు, పురపాలక పరిపాలనకు 5 కోట్లు కేటాయించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 117 కోట్లు, తల్లికి వందనంకి 39 కోట్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లకు 21 కోట్లు, స్త్రీ శక్తికి 2 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవకు 2కోట్లు, అన్నదాత సుఖీభవకు కోటి రూపాయలు చొప్పున కేటాయించినట్టు తెలిపారు.

# నీటి వనరులను కాపాడుకోండి

- గుడ్డంనాగేపల్లిలో 'మన ఊరు - మన నీరు' 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రారంభం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ





**అంకుశం న్యూస్ పెనుకొండ ఏప్రిల్ 7 :** సత్యసాయి జిల్లాలో ప్రతి నీటి బొట్టు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నీరుని వృధా చేయకుండా చూసుకోవాలని ప్రజలందరూ గమనించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండల పరిధిలోని గుడ్డంనాగేపల్లి వద్ద 'మన ఊరు - మన నీరు' కార్యక్రమంలో భాగంగా 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను మంత్రి సవిత మరియు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. మంత్రి సవిత మాట్లాడుతూ జేసీబీలతో పనులను మొదలుపెట్టిన వారు, నీటి భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. రాబోయే 100 నీటి వనరుల సంరక్షణ మరియు పునరుద్ధరణ. గురువారం నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రతి గ్రామంలో నీటి వనరులను కాపాడుకోవాలి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను ఈ జల సంరక్షణ ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం అధికార వికేంద్రీకరణకు నిదర్శనం. వేసవిలోనే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి, వర్షాకాలం నాటికి ప్రతి నీటి చుక్కను భూమిలోకి పంపడమే లక్ష్యం. 'జలధార' స్ఫూర్తితో వాగులు, వంకలను అనుసంధానిస్తూ క్షేత్రస్థాయి యంత్రాంగం కదలాలి. మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటిని సమర్థంగా వాడుకుంటూ, సాగునీటి సంఘాలే చోదక శక్తిగా ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలి. సాగునీటి సంఘాలను భాగస్వాములను చేస్తూ ముఖ్యమంత్రి చేపట్టిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ రాష్ట్ర చరిత్రలో ఒక సాహసోపేతమైన ముందడుగు అని జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల పారుదల శాఖ ఈఈ గురుమూర్తి, డీఈ రమణ రెడ్డి, , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు ఉచితంగా పంపిణీ

- వీరఓబున పల్లి లో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఆర్డీఓ సువర్ణ





**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్07:** మన పెద్దలు సంపాదించిన ఆస్తుల విషయాల్లో ఒకే కుటుంబంలో జన్మించిన సొంత రక్త సంబంధీకులే విబేధాలు తలెత్తి ఇలాంటి సంబంధాలు లేకుండా దూరమవుతున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఓడి చెరువు మండలం వీరఓబున పల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారులు మంగళవారం రైతులకు ఏర్పాటు చేసిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి శ్రీఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఆస్తి మన జీవిత హక్కు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ఎంతో మంది రైతులు భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఆ సమస్యలు అలాగే ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం గ్రామాల్లో భూ రీసర్వే నిర్వహించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అన్ని హక్కులతో అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇక గ్రామాల్లో భూమి వివాదాలకు తావు లేకుండా చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో భూ రీసర్వేలు నిర్వహించి రైతులకు ఉచితంగా ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని గ్రామాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్ ,తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్దిదారులకు నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం భూ రీ సర్వే నిర్వహించి తగిన పరిష్కారాన్ని చూపుతోందన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో గ్రామాల్లో భూ సమస్యలు తావు లేకుండా భూ రీసర్వే నిర్వహించి అన్ని హక్కులతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తోందని తెలిపారు. ఇది ఎంతో మంచి అవకాశం ఉంది రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఓడి చెరువు మండలంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చర్చి వారి జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొప్పవరం లో రైతు సేవా కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 07:** అమరావతి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా గెజిట్ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తమలంపూడి సుధాకర్ రెడ్డి,రావాడ నాగు,కర్రి వెంకటరామారెడ్డి, పోతంశెట్టి వెంకట్రామారెడ్డి(బాస్), మరికొందరు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజధానిఅమరావతి సైకత శిల్పం రూపొందించిన సోహిత, ధన్యత




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 07:** అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఫైనల్ చేస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదించిన సందర్భంగా అమరావతి రాజధాని అన్న నినాదంతో రూపొందించిన సైకత శిల్పం స్వర్ణాంధ్రప్రదేశ్ కు గుర్తుగా ఆంధ్రప్రదేశ్ పటం, ఆంధ్రప్రదేశ్ పచ్చగా ప్రకృతితో ఉండాలన్నట్టుగా చుట్టూ మొక్కలు, అభివృద్ధికి సూచికగా బుల్లెట్ ట్రైన్, ఆకాశ హార్మ్యాలు, విమానం,బుద్ధుడు, అమరావతికి గుర్తుగా మా తండ్రి శిల్పి శ్రీనివాస్ ఆశీస్సులు తో ముఖ్యంగా అమరావతి రాజధాని కోసం 35 వేల ఎకరాలను ఇచ్చిన రైతులకు గుర్తుగా ఒక రైతును ఈసైకతశిల్పంలో రూపొందించడం చాలా ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారాలు అందుకున్న సోహిత,ధన్యత ఆనందం వ్యక్తం చేశారు.

## అనాధ ఆశ్రమం లో పండ్లు పంచిన వేముల వెంకట రామిరెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 7:** ధర్మవరం శివానగర్ కు చెందిన వేముల వెంకట రామిరెడ్డి శ్రీ మతి భాగ్యలక్ష్మి దంపతులు మంగళవారం తమ కుమార్తె వేముల నిఖితా రెడ్డి పుట్టినరోజు సందర్బంగా ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం పండ్లు అందజేశారు. అన్నదానం కోసం విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం లో వేముల చక్రధర్ రెడ్డి తదితరులు పాల్గొని నిఖితా రెడ్డి కి శు భాకాంక్షలు తెలిపారు.